సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

మంగళవారం । 11 । ఫిబ్రవరి । 2025



చీనీ టన్ను రూ.23 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం టన్ను చీనీ గరిష్టంగా రూ.23 వేలు, కనిష్టంగా రూ.5 వేలు, సరాసరిన రూ.16,140 ప్రకారం ధర పలికాయి.



కిలో టమాట రూ.13

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో సోమవారం కిలో టమాట గరిష్టంగా రూ.13, కనిష్టంగా రూ.7, సరాసరిన రూ.10 ప్రకారం ధర పలికింది.

గరిష్టం/కనిష్టం
34.6°/ 13.3°

జిల్లా వ్యాప్తంగా సోమవారం ఉదయం చలి వాతావరణం నెలకొంది. పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. గంటకు 6 నుంచి 10 కి.మీ వేగంతో ఈశాన్యం దిశగా గాలి వీచింది.

న్యూస్‌రీల్

చింతపండు.. ధర మెండు

- క్వింటా గరిష్టంగా రూ.31 వేలు పలికిన వైనం



మార్కెట్‌కు వచ్చిన చింత పండు

హిందూపురం అర్బన్: చింతపండుకు మార్కెట్‌లో మంచి ధర దక్కుతోంది. సీజన్ ప్రారంభంలో క్వింటా రూ.14 వేలు పలికిన చింతపండు తాజాగా ఏకంగా రూ.31 వేలు పలికింది. సోమవారం హిందూపురం వ్యవసాయ మార్కెట్‌కు 487 క్వింటాళ్ల చింతపండు రాగా, అధికారులు ఈ-నామ్ పద్ధతిలో వేలం పాట నిర్వహించారు. ఇందులో మొదటి రకం (కరిపులి) క్వింటా గరిష్టం రూ.31 వేలు, కనిష్టంగా రూ.8200, సరాసరిన రూ. 12 వేలు పలికింది. ఇక రెండో రకం (ఫ్లవర్) చింతపండు క్వింటా గరిష్టంగా రూ. 13,500, కనిష్టం రూ.4,120 సరాసరిన రూ.10 వేల ప్రకారం ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి జి. చంద్రమౌళి తెలిపారు. రానున్న రోజుల్లో చింతపండు ధర మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల కేటాయింపు



లాటరీ తీస్తున్న కలెక్టర్ చేతన్

పుట్టపర్తి టౌన్: కల్లుగీత కార్మికులకు రిజర్వు చేసిన 9 మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం జిల్లాలో 9 దుకాణాలు రిజర్వ్ చేసి దరఖాస్తులు ఆహ్వానించింది. దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు (నాన్ రీఫండబుల్)గా నిర్ణయించింది. దీంతో 9 దుకాణాలకు 56 దరఖాస్తులు అందగా, సోమవారం స్థానిక సాయి ఆరామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్ చేతన్ దుకాణాల కేటాయింపునకు లాటరీ తీశారు. మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు మొదటి సంవత్సరం లైసెన్స్ ఫీజు 10 శాతం మొత్తం 48 గంటల్లో చెల్లించాలని సూచించారు.

దుకాణాలు వీరికే..

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్యం దుకాణాన్ని ప్రశాంత్‌గౌడ్, ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని షాపును శ్రీశైలం పురుషోత్తం గౌడ్, హిందూపురం రూరల్ ఈడిగి హనుమయ్య, కదిరి మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాన్ని ముట్ల మనోహర్, చిలమత్తూరు ఎస్. రంజిత, పెనుకొండ రూరల్ ఈడిగ కుమార్, తాడిమర్రి మండలంలోని దుకాణాన్ని భాస్కర్‌గౌడ్, పుట్టపర్తి రూరల్ మండంలోని దుకాణాన్ని ఈడిగ శ్యామల, ఎన్‌పీకుంటలో ఏర్పాటు చేయనున్న మద్యం దుకాణాన్ని ఆదిమూలం సౌజన్య లాటరీలో దక్కించుకున్నారు.

మంత్రి ఇలాకాల్లో ఒక్కొక్క దరఖాస్తు..

మంత్రి సత్యకుమార్, సవిత ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మవరం రూరల్, పెనుకొండ పట్టణ పరిధిలో ఏర్పాటు చేయనున్న దుకాణానికి ఒక్కో దరఖాస్తే అందింది. కూటమి నేతలకు భయపడి వారి పరిధిలోని షాపులకు ఎవరూ దరఖాస్తు చేయలేదని తెలిసింది. దీంతో సదరు నేతలు తమ అనుయాయులకు షాపులు దక్కేలా చక్రం తిప్పారు. కూటమి నేతల తీరుతో దరఖాస్తు ఫీజు రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడింది.

- అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డులో ఓ వ్యక్తి ఇటీవల 3 సెంట్ల స్థలం కొన్నారు. రెండ్రోజుల క్రితం అనంతపురంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్థలం రిజిస్ట్రేషన్ చేయించేందుకు వెళ్లారు. అయితే, రిజిస్ట్రేషన్ చార్జీలు చూసి భయపడిన ఆయన.. ప్రస్తుతానికి అగ్రిమెంటు మీద ఉంటా..తర్వాత చూసుకుందాంలే అంటూ వెనక్కు వచ్చారు.

- కదిరికి చెందిన ఓ వ్యక్తి ఫిబ్రవరి 3వ తేదీన ఓ ఇల్లు కొన్నారు. రిజిస్ట్రేషన్‌కు వెళ్లగా రూ. 3 లక్షల మేర ఖర్చయింది. గతంలో ఎన్నడూ ఇంతలా చార్జీలు పెంచిందిలేదంటూ ప్రభుత్వ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి పన్నుల భారం మోపనంటూ గతంలో చెప్పిన చంద్రబాబు.. సీఎం అయ్యాక మాట తప్పారంటూ విమర్శించారు.



ఆదాయం ధమాల్!

- ఇటీవల భూముల విలువ పెంచిన కూటమి సర్కారు
- ప్రభుత్వ తీరుతో భారీగా తగ్గిన రిజిస్ట్రేషన్‌లు
- వచ్చేనెలతో ముగియనున్న ఆర్థిక సంవత్సరం
- ఇప్పటివరకూ సగానికి కూడా లక్ష్యం చేరని వైనం
- కూటమి నేతల ఆగడాలతో కొత్త వెంచర్లకు మొగ్గు చూపని రియల్టర్లు

తాడిపత్రిలో ఆగిన రిజిస్ట్రేషన్లు

తాడిపత్రిలో మూడు రోజులుగా రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. అయితే సోమవారం తాడిపత్రి టౌన్‌కు సంబంధించినవి మాత్రమే చేసినట్లు తెలిసింది. స్థానిక టీడీపీ నేతల ఆదేశాలతోనే రిజిస్ట్రేషన్లు ఆగిపోయినట్లు తెలుస్తోంది.

ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ రాబడి ఇలా

ఉమ్మడి జిల్లాలో మొత్తం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు	21
గత ప్రభుత్వ హయాంలో నెల ఆదాయం	రూ.30 కోట్లు
కూటమి సర్కారు కొలువుదీరాక వస్తున్న రాబడి	రూ.4 కోట్లు
ఈ ఏడాది అనంతపురం జిల్లా రాబడి లక్ష్యం	రూ.469 కోట్లు
ఇప్పటివరకూ వచ్చిన ఆదాయం	రూ.227 కోట్లు
శ్రీ సత్యసాయి జిల్లా లక్ష్యం	రూ.248 కోట్లు
ఇప్పటి వరకూ వచ్చిన ఆదాయం	రూ.121 కోట్లు

సాక్షి ప్రతినిధి, అనంతపురం: కూటమి సర్కారు పాలనలో ఆదాయం రివర్స్ అయింది. గతంలో ఏటా స్టాంపులు, రిజిస్ట్రేషన్‌ల ద్వారా భారీగా సర్కారుకు ఆదాయం వచ్చేది. అలాంటిది కూటమి నేతల బెదిరింపులు, ఆక్రమణలు వంటి కారణాలతో స్థిరాస్తి రంగం కుదేలైంది. దీనికి తోడు ఈనెల 1 నుంచి భూముల విలువ పెంచడంతో రిజిస్ట్రేషన్‌లు పూర్తిగా తగ్గిపోయాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నట్లు తాజా గణాంకాల ద్వారా వెల్లడైంది. ఈ ఏడాది లక్ష్యంలో 65 శాతం కూడా ఆదాయం వచ్చే పరిస్థితి లేదని ఆ శాఖ అధికారులు వాపోతున్నారు.

రెండు డాక్యుమెంట్లు కూడా లేవు..

గత వైఎస్సార్ సీపీ సర్కారు హయాంలో అమ్మకాలు, కొనుగోళ్లతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కిటకిటలాడేవి. తాజాగా పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. గుంతకల్లు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజుకు ఒకటి లేదా రెండు డాక్యుమెంట్లు మాత్రమే వస్తున్నాయి. ఫిబ్రవరి 1 తర్వాత అనంతపురం అర్బన్, రూరల్ కార్యాలయాల్లో ఒక్కో రోజు ఐదారు డాక్యుమెంట్లు కూడా రావడం లేదు. సాధారణంగా అపార్ట్‌మెంట్లు, ఖాళీ ప్లాట్‌లు, ఇళ్ల రిజిస్ట్రేషన్ ద్వారానే సర్కారుకు ఎక్కువ ఆదాయం వస్తుంది. మొత్తం విలువలో స్టాంపు డ్యూటీ కింద 6.5 శాతం, రిజిస్ట్రేషన్‌కు 1 శాతం అంటే మొత్తం 7.5 శాతం వస్తుంది. ఉదాహరణకు రూ.20 లక్షల ఫ్లాట్ అమ్మితే రూ.1.50 లక్షల వరకూ ప్రభుత్వానికి వస్తుంది. ఇప్పుడు రిజిస్ట్రేషన్‌లే లేకపోవడంతో ఆదాయం పూర్తిగా పడిపోయింది.

ఒకప్పుడు నెలకు రూ.30 కోట్లు..

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో నెలకు రూ.30 కోట్ల వరకూ స్టాంపులు, రిజిస్ట్రేషన్‌ల ద్వారా ఆదాయం వచ్చేది. ఇప్పుడా రుసుము రూ.4 కోట్లు కూడా రావడం లేదు. దీన్నిబట్టి కార్యాలయాల్లో క్రయవిక్రయాలు ఎలా ఉన్నాయో అంచనా వేయొచ్చు. కొత్త నిర్మాణాలు, స్థిరాస్తి వెంచర్లు వేసే నాథుడే కానరావడం లేదు. కొన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నేరుగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలే ఫోన్ చేసి పెద్ద పెద్ద రిజిస్ట్రేషన్లు తమకు తెలియకుండా చేయవద్దని, అలా చేస్తే బదిలీపై వెళతారని సబ్ రిజిస్ట్రార్‌లను బెదిరిస్తున్నారు. అంతేకాదు రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసే వారిని, బిల్డర్లను బెదిరిస్తుండటంతో ఎవరూ ముందుకు రావడం లేదు. పెరిగిన రిజిస్ట్రేషన్ చార్జీల వల్ల ఆదాయం పూర్తిగా పడిపోయింది. దీంతో ఉపాధి పోయి వందలాది మంది డాక్యుమెంటు రైటర్లు లబోదిబోమంటున్నారు.

నేటి నుంచి అంగన్‌వాడీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

పుట్టపర్తి అర్బన్: జిల్లాలో వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను నేటి నుంచి ఇంటర్వ్యూ చేయనున్నట్లు ఐసీడీఎస్ పీడీ సుధా వరలక్ష్మి తెలిపారు. జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, 6 మినీ కార్యకర్తలు, 64 సహాయకుల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, 309 దరఖాస్తులు అందాయన్నారు. అందులో 116 దరఖాస్తులను పరిశీలనలో తిరస్కరించి, 193 దరఖాస్తులను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అభ్యర్థులకు ఆయా డివిజన్ కేంద్రాల్లోనే 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని పీడీ వివరించారు. ఈ మేరకు ఇప్పటికే అర్హులైన అభ్యర్థులకు కాల్ లెటర్లు పంపించామని వెల్లడించారు.

గజవాహనంపై వేంకటరమణుడు



దేవేరులతో కలిసి గజవాహనంపై దర్శనమిచ్చిన పేట వేంకటరమణస్వామి

హిందూపురం: బ్రహ్మోత్సవాల్లో భాగంగా పేట వేంకటరమణ స్వామి సోమవారం గజ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి మూలవిరాట్‌కు అర్చకులు పంచామృభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. అనంతరం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపంలో కొలువుదీర్చి పూజలు చేశారు. సాయంత్రం పుష్పార్చనల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత పేట వేంకటరమణస్వామి ఉత్సవ మూర్తులు గజ వాహనంపై కొలువుదీర్చారు. మేళతాళాలతో నగరోత్సవం నిర్వహించారు.



కెంచమాంబదేవి ఉత్సవ విగ్రహానికి జలధి పూజ నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా జలధి ఉత్సవం

అమరాపురం: మండలంలోని గొడనకుంట గ్రామంలో వెలసిన కెంచమాంబదేవి జలధి ఉత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారుజామునే అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు, గ్రామస్తులతో కలిసి ఉత్సవ విగ్రహాన్ని బంగారు పాళ్యం గ్రామ సమీపంలోని వంకవద్దకు తీసుకెళ్లి గంగాజలంతో శుద్ధి చేశారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మ వారికి 101 వడలు వేసి గ్రామంలోని అన్ని కులాల వారికి ప్రసాదంగా అందజేశారు. జిల్లా నుంచే కాక కర్ణాటక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో గొడనకుంట జనసంద్రమైంది. సాయంకాలం ఉత్సవ విగ్రహాన్ని డప్పు వాయిద్యాలతో ఆలయానికి తిరిగి చేర్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకుముందు కాడెద్దులను నూతనంగా తయారు చేయించిన ఇనుప బండికి కట్టి లాగుడు పోటీలు నిర్వహించారు.



ఉత్సవానికి హాజరైన భక్తులు



అర్జీలు ఇవ్వడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు భారీగా తరలి వచ్చిన ప్రజలు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ చేతన్, జేసీ అభిషేక్ కుమార్

వినతుల వెల్లువ

- 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు భారీగా తరలివచ్చిన జనం
- వివిధ సమస్యలపై 458 అర్జీలు అందజేత
- మానవతా దృక్పథంతో అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ చేతన్ ఆదేశం

మడకశిర: పింఛన్ మంజూరు చేయాలని ఒకరు, భూ వివాదాన్ని పరిష్కరించాలని మరొకరు.. సంక్షేమ పథకాలు అందడం లేదని ఇంకొకరు..ఇలా జనమంతా కలెక్టర్ ఎదుట తమ ఆవేదన వెళ్లబోసుకున్నారు. రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. సోమవారం మడకశిర తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ డివిజన్ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జనం పోటెత్తారు. కలెక్టర్ టీఎస్ చేతన్‌తో పాటు జేసీ అభిషేక్‌కుమార్, పెనుకొండ ఆర్డీఓ ఆనందకుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డీపీఓ సమత, స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఏకంగా 458 అర్జీలు అందాయి. కార్యక్రమం అనంతరం కలెక్టర్ చేతన్ అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో వచ్చిన అర్జీలను మానవతా దృక్పథంతో గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని, ఇలా ఎందుకు జరుగుతుందో అధికారులే ఆరా తీయాలన్నారు. పదే పదే రీఓపెన్ అవుతున్న అర్జీలను ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. అర్జీలను ఆన్‌లైన్ చేయడంతో పాటు పురోగతిని ఎప్పటికప్పుడు అర్జీదారు సెల్‌ఫోన్‌కు మెసేజ్ రూపంలో పంపాలన్నారు. అర్జీని తిరస్కరించినా... ఎందుకు తిరస్కరించామో తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, సెరికల్చర్ జేడీ పద్మావతి, ఏపీ ఎంఐపీ పీడీ సుదర్శన్, సీపీఓ విజయకుమార్, హౌసింగ్ పీడీ వెంకటరమణారెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ విజయశాంతిబాయి, ఉమ్మడి జిల్లా జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, ఎల్‌డీఎం రమణకుమార్, హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, డీసీహెచ్‌ఎస్ తిప్పేంద్ర నాయక్, గిరిజన సంక్షేమశాఖ అధికారి మోహన్‌రావు, సాంఘిక సంక్షేమశాఖ అధికారి శివరంగప్రసాద్, చేనేత, జౌళి శాఖ అధికారి రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మల్లికార్జునయ్య, క్రీడలశాఖ అధికారి ఉదయకుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోని, గ్రామ/వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ ఫైరోజ బేగం, పంచాయతీ రాజ్ శాఖ ఎస్‌ఈ మురళి, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

- కర్ణాటకకు చెందిన హిజ్రాలు ఇటీవల మడకశిరకు వచ్చి తనపై దాడి చేశారని, ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని ఓ హిజ్రా కలెక్టర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. గతంలోనూ కర్ణాటకకు చెందిన హిజ్రాలు తనపై దాడి చేశారని...ఇప్పటికైనా స్పందించి తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరింది.

నియోజకవర్గంలో మెగా పార్కులు..

మడకశిరలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఆర్. అనంతపురం, అగళి మండలాల్లో మెగా పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన జీఓ కూడా వచ్చిందన్నారు. ప్రభుత్వ భూములు నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ఉన్నాయో నివేదిక సిద్ధం చేస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడులో రౌడీ రాజ్యం

- చాకలి నరసింహులుపై దాడి కేసును నీరుగార్చే కుట్ర
- హంద్రీ-నీవా సభను అడ్డుకునేందుకే దాడి
- దీని వెనుక ముమ్మాటికీ పరిటాల కుటుంబ హస్తం
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజం

అనంతపురం ఎడ్యుకేషన్: పరిటాల కుటుంబం రాప్తాడులో రౌడీరాజ్యం నడిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనగానపల్లి మండలం గుంతపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త చాకలి నరసింహులుపై ఆదివారం జరిగిన హత్యాయత్నం కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చాకలి నరసింహులును సోమవారం తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చాకలి నరసింహులుపై దాడి ఘటనను మొత్తం మీడియా ప్రచారం చేసిందన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదు చేశారని, అయితే, 24 గంటలు గడవకముందే కేసు నీరుగార్చేందుకు పరిటాల కుటుంబం కుట్ర పన్నిందన్నారు. రాత్రికి రాత్రి ధర్మవరం ఆస్పత్రిలో వైద్యులను మాట్లాడుకుని, టీడీపీ కార్యకర్త చెన్నప్పపై దాడి జరిగింది.. ఆయనకు ఆరుకుట్లు పడ్డాయంటూ హైడ్రామాకు తెర తీశారన్నారు. ఈ క్రమంలోనే ఆగమేఘాలపై కేసు నమోదు చేసిన పోలీసులు గుంతపల్లి ఆనందరెడ్డిని రిమాండ్‌కు తరలించారని విమర్శించారు. చెన్నప్పపై అసలు దాడే జరగలేదని, ఇందుకు దాదాపు 20 మంది దాకా ప్రత్యక్ష సాక్షులున్నారన్నారు. చెన్నప్పపై దాడి జరిగిందంటూ ఎల్లో మీడియాలో సైతం ఎక్కడా రాలేదని గుర్తు చేశారు. కౌంటింగ్ రోజు నుంచి ఇప్పటిదాకా రాప్తాడు నియోజకవర్గంలో అనేక దాడులు జరిగాయని, అయినా ఓర్పుగా ఉంటున్నామని ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.

దోపిడీ బయట పడకూడదనే..

హంద్రీ-నీవా కాలువ కాంక్రీట్ లైనింగ్ పనుల్లో రూ. వంద కోట్లు కమీషన్లు దండుకునే పన్నాగానికి పరిటాల సునీత తెర తీశారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. లైనింగ్ పనులు చేపడితే హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలో దాదాపు 5 లక్షల ఎకరాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదముందన్నారు. దీనిపై నెలరోజులుగా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజల్లో పరిటాల కుటుంబంపై వ్యతిరేకత మొదలైందన్నారు. ఈనెల 12న తూముచెర్లలో సభ ఏర్పాటు చేయాల్సి ఉందని, ఈ క్రమంలో సభను అడ్డుకోవాలనే దురుద్దేశంతో తమ పార్టీలో చురుకైన నాయకుడైన చాకలి నరసింహులుపై టీడీపీకి చెందిన చెన్నప్ప, శ్రీరాములు మరో నలుగురు దాడి చేసి కొడవలితో నరికారన్నారు.

సునీతపై చర్యలు తీసుకోవాలి..

ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న పరిటాల సునీతపై చంద్రబాబు చర్యలు తీసుకోవాలని ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. దాడికి ప్రేరేపించిన పరిటాల శ్రీరామ్‌పై కేసు నమోదు చేయాలన్నారు. పెన్నానదిలో ఇసుకను అమ్ముకున్నారని, మట్టిని అమ్ముకుని ఆలమూరు కొండకు గుండు కొట్టించారని మండిపడ్డారు. కంకర మిషన్ల వద్ద దోపిడీ చేస్తున్నారన్నారు. ఖూనీ కేసుల్లో సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. కక్కలపల్లి టమాట మండీలో కేజీకి రూపాయి కమీషన్ దండుకుంటున్నారన్నారు. పంచాయతీ ట్యాక్స్ కాదు పరిటాల ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు.

ప్రజలు తిరగబడతారు..

పోలీసులు తాము వేసుకున్న ఖాకీ చొక్కాకు విలువ కడుతున్నారా.. అని ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. పరిటాల గుమ్మానికి వాచ్‌మెన్లు, గుమాస్తాలు కాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. బాధితుల పక్షాన కాకుండా నేరస్తుల పక్షాన నిలబడతారా? అని మండిపడ్డారు. చట్టం అధికార పార్టీ చుట్టమైతే ప్రజలు తిరగబడతారనే సంగతిని గుర్తు పెట్టుకోవాలన్నారు. గుంతపల్లి ఘటనపై సంపూర్ణ విచారణ జరిపించాలని, అక్రమ కేసు నమోదుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, డీజీపీని డిమాండ్ చేశారు. సమావేశంలో కనగానపల్లి, ఆత్మకూరు ఎంపీపీలు కుంపటి భాగ్యలక్ష్మి, హేమలత, కనగానపల్లి, రాప్తాడు, అనంతపురం రూరల్, రామగిరి మండలాల కన్వీనర్లు నాగముని, బండి పవన్, గోవిందరెడ్డి, సాకే వెంకటేష్, మీనుగ నాగరాజు, యూత్ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నీరుగంటి నారాయణరెడ్డి, నాయకులు మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, జూటూరు శేఖర్ పాల్గొన్నారు.




క్లుప్తంగా

కుంటలో పడి వృద్ధుడి మృతి


లక్ష్మీనాయక్ (ఫైల్)

కదిరి అర్బన్: మండలంలోని సున్నపుగుట్టతండా సమీపంలో నీటి కుంటలో పడి అదే గ్రామానికి చెందిన లక్ష్మీ నాయక్ (61) మృతి చెందాడు. తామర పూలు కోసేందుకు కుంటలో దిగిన ఆయన బురదలో చిక్కుకుని మృతి చెందినట్లుగా మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేశారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు


రామంజినేయులు (ఫైల్)

ధర్మవరం: ఆయన గుండె ఆగిపోయింది. ప్రాణం దేహాన్ని విడించింది. కానీ ఆయన ఈ లోకాన్ని చూసేలా ఆయన కుటుంబీకులు గొప్ప పని చేశారు. మృతి చెందిన వ్యక్తి నేత్రాలు దానం చేసి మరో ఇద్దరికి చూపు ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన పూజారి రామాంజినేయులు(64) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న విశ్వదీప సేవా సంఘం సభ్యులు మృతుని కుమారుడు పూజారి జగదీష్, కోడలు నటరాశ్రీ, కుమార్తెలు శారద, రాణి, అల్లుళ్లు ప్రసాద్, చంద్రమౌళిని కలిసి నేత్రదానంపై అవగాహన కల్పించారు. వారి అనుమతి మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డాక్టర్ కుళ్లాయప్ప ఆధ్వర్యంలో రామాంజనేయులు నేత్రాలను సేకరించారు. రామాంజనేయులు భౌతికంగా దూరమైన ఆ నేత్రాలు సజీవంగా ఉంటాయని, అలాగే ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని విశ్వదీప సేవా సంఘం ఫౌండర్ కోళ్లమొరం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

పంతులమ్మ ఆలోచన..
వెల్లివిరిసిన సృజన

- స్మార్ట్ హెల్మెట్‌తో ప్రమాదాల నివారణ
- మద్యం సేవించి హెల్మెట్ పెట్టుకుంటే స్టార్ట్ కాని వాహనం


స్మార్ట్ హెల్మెట్ తయారీని వివరిస్తున్న ఉపాధ్యాయురాలు విజయ భార్గవి


స్మార్ట్ హెల్మెట్ ధరించి పాఠశాలకు వస్తున్న విజయభార్గవి

మడకశిర రూరల్: మండలంలోని రేకులకుంటలో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న విజయభార్గవి వినూత్న ఆలోచన నూతన ఆవిష్కరణకు దోహదపడింది. సృజనాత్మకతతో ఆమె రూపొందించిన హెల్మెట్ అందరినీ ఆకట్టుకుంటోంది.

ఇప్పటికే ఏడు రాష్ట్ర స్థాయి అవార్డులు..

ద్విచక్ర వాహనదారులు సాధారణంగా ఐఎస్‌ఐ, ఫుల్, హాఫ్, చిప్ హెల్మెట్ ధరించడం పరిపాటి. అయితే టీచర్ విజయభార్గవి ఇందుకు భిన్నమైన హెల్మెట్‌ను ధరించి రోజూ పాఠశాలకు వస్తుంటారు. ఈ హెల్మెట్‌ను ఆమె సొంతంగా తయారు చేయడం విశేషం. పాఠశాల విధులకు వస్తున్న సమయంలో చోటు చేసుకున్న ఓ ప్రమాదాన్ని చూసి చలించిపోయిన ఆమె సరికొత్త ఆలోచనతో రూ.2 వేలు వెచ్చించి స్మార్ట్ హెల్మెట్‌కు రూపకల్పన చేశారు. ఈ హెల్మెట్‌ను ద్విచక్రవాహనానికి వైర్‌లెస్‌గా ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. కాగా, విద్యతో పాటు సమాజ హితానికి దోహదపడేలా విద్యార్థుల్లోని సృజనను వెలికి తీస్తున్న విజయభార్గవి గతంలో సైన్స్ ఫెయిర్, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తయారు చేసిన ప్రాజెక్టులకు ఏడు రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకోవడం విశేషం.

స్మార్ట్ హెల్మెట్‌తో ప్రయోజనాలు ఎన్నో..

టీచర్ విజయభార్గవి రూపొందించిన స్మార్ట్ హెల్మెట్‌తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ద్విచక్ర వాహనానికి అనుసంధానం చేసిన ఈ హెల్మెట్‌ను ధరించకపోతే వాహనం స్టార్ట్ కాదు. అంతేకాక మద్యం సేవించి వాహనం నడిపేందుకు ప్రయత్నించినా స్టార్ట్ కాదు. ద్విచక్ర వాహనం ప్రయాణంలో ప్రమాదం జరిగితే వెంటనే సమీపంలోని ఆస్పత్రితో పాటు బంధువులకు ఫోన్ ద్వారా సమాచారం అందుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థి సమాజానికి మేలు చేసే ఉపకరణాలను రూపొందించినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా విజయభార్గవి పేర్కొంటున్నారు. పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం, కాలుష్య నియంత్రణ, ఆరోగ్య సమస్యల పరిష్కారం, పారిశ్రామిక వ్యర్థాలను తగ్గించడం, రోడ్డు ప్రమాదాల నివారణ, పునరుత్పాదక ఇంధనాల వాడకం, ఆహార భద్రత కల్పన తదితర రంగాలలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలను చేస్తూ వాటికి తగిన గాడ్జెట్స్ రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

స్మార్ట్ హెల్మెట్ ధరించే వాహనం నడుపుతున్నా

స్మార్ట్ హెల్మెట్‌ను ధరించే రోజు వాహనంలో పాఠశాలకు వస్తున్నా. ఇలాంటి సాంకేతికత అందరికీ అందుబాటులోకి వస్తే బాగుంటుంది. రెండేళ్ల క్రితం స్మార్ట్ హెల్మెట్ ఆలోచనకు ఏపీలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి, గత ఏడాదిలో స్మార్ట్ డస్ట్ బిన్‌కు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో మొదటి బహుమతి అందుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. – విజయభార్గవి, భౌతికశాస్త్రం ఉపాధ్యాయురాలు, రేకులకుంట జెడ్పీహెచ్‌ఎస్, మడకశిర మండలం

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్స్

పుట్టపర్తి టౌన్: ఇంటర్ జనరల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు సోమవారం రెండో సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘునాథరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 17 సెంటర్లలో నిర్వహించినట్లు ప్రాక్టికల్స్‌కు ఉదయం సెషన్‌లో 1,010 మంది విద్యార్థులకు గాను 997 మంది హాజరయ్యారు కాగా, 13 గైర్హాజర్ అయ్యారు. సాయంత్రం సెషన్‌లో 699 మందికి గానూ 693 మంది హాజరయ్యారు. ఆరుగురు గైర్హాజరైనట్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు.

డీఈఐసీలో వైద్య సేవలు మెరుగుపడాలి

- జిల్లా అదనపు కోర్టు న్యాయాధికారి కంపల్లె శైలజ


ఆస్పత్రిలో పిల్లల అత్యవసర విభాగాన్ని పరిశీలిస్తున్న ఏడీజే శైలజ

హిందూపురం టౌన్: జిల్లాస్పత్రిలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డీఈఐసీ) సేవలు మెరుగుపడాలని వైద్యాధికారులకు జిల్లా అదనపు కోర్టు న్యాయాధికారి కంపల్లె శైలజ సూచించారు. సోమవారం జిల్లాస్పత్రిలోని డీఈఐసీని న్యాయాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలోని ల్యాబ్, దంత విభాగం, రిజిస్ట్రేషన్, ఫిజియోథెరపీ, కంటి చికిత్స తదితర విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాల ద్వారా అత్యవసర పిల్లలకు అందిస్తున్న సేవలపై డాక్టర్ ప్రేమ్‌కుమార్‌తో ఆరా తీశారు. కేంద్రానికి అవసరమైన సౌకర్యాలు, ప్రస్తుతం పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది, తదితర పోస్టుల వివరాలు, ఖాళీలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పిల్లల చికిత్సపై నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు సవేరా, భాగ్య, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి హబ్ భూముల్లో మట్టి తరలింపులు

- అడ్డుకోవాలంటూ డీఆర్వోకు వినతి


డీఆర్వోకు ఫిర్యాదు చేస్తున్న రామకృష్ణారెడ్డి, నరేంద్ర

ప్రశాంతి నిలయం: ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల నుంచి కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుని మట్టి తరలింపులు అరికట్టాలని డీఆర్వో విజయసారథికి చిలమత్తూరు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, నాయకుడు నరేంద్ర ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీఆర్వోకు వారు వినతి పత్రం అందజేసి, సమస్య తీవ్రతను వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్థానిక టీడీపీ నాయకులు మట్టి దందాను కొనసాగిస్తున్నారన్నారు. ప్రైవేట్ లే అవుట్లకు, రహదారి నిర్మాణ పనులకు మట్టిని తరలిస్తుండడంతో లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు గుంతలమయమవుతున్నాయన్నారు. అలాగే చిలమత్తూరు పంచాయతీలో నిధుల వినియోగంలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, దీనిపై కూడా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. కాగా, కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మొత్తం 123 వినతులు అందినట్లు కలెక్టరేట్ వర్గాలు వెల్లడించాయి. డీఆర్వో వినతులు స్వీకరించి, బాధితులతో మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా అస్మిత యూ–13 విజేత ‘పురం’


విజేత హిందూపురం జట్టుతో నేషనల్ ఫుట్‌బాల్ క్రీడాకారులు

అనంతపురం: ఖేలో ఇండియా అస్మిత యూ–13 ఫుట్‌బాల్ లీగ్ విజేతగా హిందూపురం జట్టు నిలిచింది. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల 27 నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ఆర్డీటీ క్రీడా గ్రామంలో టోర్నీ కొనసాగింది. మొత్తం 78 మంది ప్రఖ్యాత అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో ఆరు క్లబ్బులకు చెందిన జట్లు టోర్నీలో ప్రాతినిధ్యం వహించాయి. విజేతగా హిందూపురం, రన్నర్స్‌గా కళ్యాణదుర్గం జట్లు నిలిచాయి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్ రోడ్డు శాఖ, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా

ఇ–వేలం అమ్మకం ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింది స్థిరాస్తి అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా అధీకృత అధికారిచే నిర్ణయాత్మక స్వాధీనంలోకి తీసుకోబడినవని, అవి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" నిబంధనపై విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు సహరుణగ్రహీతలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది

రుణగ్రహీత	గ్యారెంటార్
రుణగ్రహీత : గెనమయ్య గారి వెంకటరమణ (లేటు), తండ్రి జి. బాలప్ప, డి.నెం. 25-551-2, ప్రియాంకనగర్, ధర్మవరం, శ్రీసత్యసాయి జిల్లా. ప్రస్తుతం అతని న్యాయ వారసులం ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది : 1) జి. గోవిందమ్మ (భార్య), 2) జి. నాగేంద్రమ్మ (2వ భార్య), 3) ఎస్. శ్రావణి, 4) టి. వెంకటలక్ష్మీ, 5) జి. బాలచంద్ర, 6) ఎస్ సులోచన.	గ్యారెంటార్ : శ్రీ కె.శ్రీనివాసులు, తండ్రి కె.సి.వీరన్న (లేట్), డి.నెం. 6-4-35, మారుతి నగర్, అనంతపురము.

ఆస్తి వివరణ	బకాయి మొత్తము & తేదీ, ఖాతా నంబరు	రిజర్వు ధర / బయానా / బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేదీ / సమయం
అనంతపురము RD మరియు ధర్మవం SRD ధర్మవరం గ్రామ పొలం, ధర్మవరం మున్సిపల్ ఏరియా, శ్రీ సత్యసాయి జిల్లాలో ఆస్తి ఉన్నది. ఈ ఆస్తి నమోదిత సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 2039/1991, తేది : 13-06-1991 ప్రకారం, గెనమయ్య గారి వెంకటరమణ (లేట్), తండ్రి జి. బాలప్ప కు చెందినది. ఖాటు సర్వే నెం. విస్తీర్ణం ప్రభుత్వ ఖుష్కి 565 ఎ.సి. 21-43 పైకి, ఎ.సి. 5-93 పైకి, ఎ.సి. 1-98 సెంట్లు పైకి, 0-04½ సెంట్లు లేదా 0.018 హెక్టార్లు	07-02-2025 నాటికి A/C No. 62338827378 (H/L), రూ. 10,77,815/- + వడ్డీ + ఛార్జీలు మొదలైనవి అదనం	రూ. 61,55,000/-	15-03-2025 ఉ.11.30 గం. నుండి మ.12.00 గం.
		రూ. 6,15,500/-	
		రూ. 25,000/-	

సరిహద్దులు: తూర్పు: గుంజర నాగన్న భూమి; పడమర: 18 అడుగుల వెడల్పు రోడ్డు; ఉత్తరం: బన్యాల చిన్నప్ప భూమి; దక్షిణం: విక్రయదారు భూమి. కొలతలు: తూర్పు-పడమర: 66½ అడుగులు లేదా 20-269 మీటర్లు; ఉత్తరం-దక్షిణం: 29½ అడుగులు లేదా 8-991 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: 217.8 చ.గజాలు.

15-03-2025 తేదీన జరిగే ఇ-వేలం సవివరమైన నియమ నిబంధనలు:

a) వెబ్‌సైట్ www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలం/ బిడ్డింగ్ ఉంటుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు సవివరమైన నిబంధనల కోసం వెబ్‌సైట్ చూడవలసిందిగా సూచించబడుచున్నారు. b) ఆస్తిని అధీకృత అధికారి ముందస్తు అనుమతితో 12-02-2025 నుండి 12-03-2025 వరకు, సమయం ఉ.10-00 గం. నుండి సా.4-00 గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును. c) ఆస్తి రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించబడును మరియు పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియ కాలంలో వారి ఆఫర్‌ను తదుపరిగా పెంచుకోవచ్చును. d) రిజర్వు ధరలో 10% బయానా మొత్తమును **Authorised Officer, State Bank of India, Market Road Branch, Dharmavaram, Sree Sathya Sai District** పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో లేదా **State Bank of India, Market Road Branch, Dharmavaram, Sree Sathya Sai District, A/c No: 37608379187**, IFSC Code: **SBIN0020902** ఖాతాలో జమఅయ్యేలా RTGS/ NEFT/ Fund Transfer ద్వారా 13-03-2025న లేదా అలోగా, సమయం సా.4-00 గం.లోగా డిపాజిట్ చేయాలి. e) కాగోరు బిడ్డర్లు చెల్లుబాటగు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ మరియు ఇ-మెయిల్ అడ్రస్ కలిగివుండాలి. డిజిటల్ సిగ్నేచర్‌కు సంబంధించిన వివరాల కోసం సంప్రదించండి: సర్వీస్ ప్రొవైడర్ **M/s C1 India Ltd, https://www.bankeauctions.com** మరియు సంప్రదించు వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రీజియన్ కోసం: పేరు: పి. ధరణికృష్ణ, మొబైల్: 9948182222, ఇ-మెయిల్: dharani.p@c1india.com, సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీస్: సపోర్ట్ టీమ్ సంప్రదించు నంబర్ ల్యాండ్‌లైన్: 0124-4302021/ 22/ 23/ 24, మొబైల్: +91-7291981124/ 1125/ 1126. f) బయానా మొత్తమును చెల్లించిన తరువాత, కాగోరు బిడ్డర్లు దిగువ తెలిపిన డాక్యుమెంట్ల కాపీలను/ వివరాలను **STATE BANK OF INDIA, Market Road Branch, Dharmavaram, Sree Sathya Sai District** కు 13-03-2025న సా.4-00 గం. లోగా స్వయంగా లేదా ఇ-మెయిల్ ద్వారా దాఖలు చేయాలి. i) బయానా మొత్తం నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్/ పేఆర్డర్. RTGS/ NEFT ద్వారా చెల్లిస్తే UTR నంబరుతో దాని యొక్క అక్నాలెడ్జ్‌మెంట్ రశీదు. ii) పాన్‌కార్డు, ఐడి ప్రూఫ్ మరియు చిరునామా రుజువు ఫోటోకాపీలు. అయితే, గెలుపొందిన బిడ్డరు బిడ్ మొత్తంలో 25% మిగిలిన మొత్తాన్ని చెల్లించే సమయంలో బ్యాంకుకు ఈ ఒరిజినల్ డాక్యుమెంట్లను చూపించవలెను. iii) బిడ్డర్ల పేరు, సంప్రదించాల్సిన నంబరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి శాఖా వారికి అందజేయవలెను. iv) బయానా ఆన్‌లైన్ వాపసు కోసం బిడ్డర్ల అకౌంట్ వివరాలు శాఖకు సమర్పించాలి. g) కాగోరు బిడ్డర్లు తమ పేర్లను **M/s C1 India Ltd** పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి మరియు ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. కాగోరు బిడ్డరు సర్వీస్ ప్రొవైడర్ **M/s C1 India Ltd, https://www.bankeauctions.com** మరియు సంప్రదించు వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రీజియన్ కోసం: పేరు: పి. ధరణికృష్ణ, మొబైల్: 9948182222, ఇ-మెయిల్: dharani.p@c1india.com, సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీస్: సపోర్ట్ టీమ్ సంప్రదించు నంబర్ ల్యాండ్‌లైన్: 0124-4302021/ 22/ 23/ 24, మొబైల్: +91-7291981124/ 1125/ 1126 వారి నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చును. h) గెలుపొందని బిడ్డరు యొక్క బయానా బ్యాంక్‌కు సమర్పించిన వారి యొక్క సంబంధిత అకౌంట్ నెంబర్లకు వాపసు చేయబడుతుంది. బిడ్డర్లు దీనిపై ఏదైనా వడ్డీ, వ్యయం, ఖర్చులు మరియు ఏవైనా ఇతర చార్జీలు (ఏవైనా ఉంటే) క్లెయిమ్ చేసే హక్కు కలిగి ఉండరు. i) పైన తెలిపిన విధంగా రిజర్వు ధరలో వేలం ప్రారంభమవుతుంది. బిడ్డర్లు రూ.25,000/- గుణకాలలో తమ ఆఫర్లను పెంచుకోవచ్చును. 'ఆన్‌లైన్' వేలం ముగిసిన మీదట అత్యధిక బిడ్ (రిజర్వు ధరకు ఎక్కువగా) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున ఖరారు చేయబడుతుంది. j) కృతార్థుడైన బిడ్డరు అమ్మకం ధరలో 25% అప్పటికే చెల్లించిన బయానా సర్దుబాటు చేసిన తర్వాత, వెంటనే అనగా అదే రోజున లేదా తదుపరి పని రోజు తర్వాత కాకుండా, సందర్భాన్ని బట్టి, అధీకృత అధికారి ఆఫరు అంగీకరించిన తర్వాత డిపాజిట్ చేయాలి, లేనిచో బిడ్డరుచే చెల్లించబడిన బయానా జప్తు చేసుకోబడుతుంది. అమ్మకం ధరలో మిగిలిన 75% మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 15 రోజులలోగా పై బ్యాంక్ ఖాతా ద్వారా డిపాజిట్ చేయాలి. ఒకవేళ గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధర చెల్లించుటలో విఫలమైతే, అతను డిపాజిట్ చేసిన మొత్తం ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారిచే జప్తు చేసుకోబడుతుంది మరియు ఆస్తి మరోసారి అమ్మకానికి ఉంచబడుతుంది. k) రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు ఆపై సేల్ ప్రొసీడ్స్ కోసం గెలుపొందిన బిడ్డరు సేల్ ప్రొసీడ్స్‌లో 1% రేటు వంతున TDS ను తగ్గించుకోవలెను మరియు ఒరిజినల్ TDS రసీట్ సర్టిఫికెట్‌ను బ్యాంకుకు దాఖలు చేయవలెను. l) వర్తించువిధంగా కన్వేయన్స్ కొరకు అన్ని చార్జీలు, స్టాంప్ సుంకం/GST/ట్రాన్స్‌ఫర్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు మొదలగు వాటిని కృతార్థుడైన బిడ్డరే భరించాలి. m) అమ్మకం సర్టిఫికెట్ పూర్తిగా అమ్మకం మొత్తం స్వీకరించిన సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మకం నిర్ధారించబడిన తర్వాత జారీచేయబడును. అమ్మకం సర్టిఫికెట్ గెలుపొందిన బిడ్డరు పేరుమీద జారీచేయబడును. బిడ్ దాఖలు చేసిన / వేలంలో పాల్గొన్నటువంటి వ్యక్తి మినహా అమ్మకం సర్టిఫికెట్‌లో పేరు మార్పు కొరకు ఎటువంటి అభ్యర్థన స్వీకరించబడదు. n) ఎటువంటి కారణం తెలుపకుండా గెలుపొందిన బిడ్డరును ప్రకటించుటకు ముందే, ఏ సమయంలోనైనా ఇ-వేలం ప్రక్రియను / టెండరును రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు అధీకృత అధికారికి స్వేచ్ఛ కలదు. o) ఇంటర్నెట్ యాక్సెస్ లేని బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ఆసక్తి ఉన్న విషయంలో, వారు ఫెసిలిటేటింగ్ సెంటర్‌గా ఉన్నటువంటి సంబంధిత RBO ఆఫీస్‌ను లేదా **State Bank of India, Market Road Branch, Dharmavaram, Sree Sathya Sai District** ను సంప్రదించవచ్చును. వారు అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. p) తదుపరి వివరాల కోసం సంప్రదించండి: అధీకృత అధికారి, **State Bank of India, Market Road Branch, Dharmavaram, Sree Sathya Sai District** (ఫోన్ నం: 9154963542), ఇ-మెయిల్ ఐడి: sbi.20902@sbi.co.in లేదా **M/s RAYALASEEMA ENTERPRISES**, సంప్రదించు నం.9666681372, 9490744514. సర్వీస్ ప్రొవైడర్ **M/s C1 India Ltd, https://www.bankeauctions.com** మరియు సంప్రదించు వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రీజియన్ కోసం: పేరు: పి. ధరణికృష్ణ, మొబైల్: 9948182222, ఇ-మెయిల్: dharani.p@c1india.com, సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీస్: సపోర్ట్ టీమ్, సంప్రదించు నంబర్ ల్యాండ్‌లైన్: 0124-4302021/ 22/ 23/ 24, మొబైల్: +91-7291981124/ 1125/ 1126.

ప్రత్యేక సూచన / హెచ్చరిక

బిడ్డర్లు తమ సొంత ప్రయోజనం మేరకు చివరి నిమిషాలలో/ క్షణాలలో బిడ్డింగ్ వేయటాన్ని నివారించాలి. స్టేట్ బ్యాంక్ ఇండియా లేదా సర్వీస్ ప్రొవైడర్ అట్టి సందర్భాలలో బిడ్డరు లేదా అమ్మకందారు పక్షాన జరిగే ఏవేని తప్పిదాలకు/ వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొ॥ వాటికి) బాధ్యత వహించరు. అట్టి సంక్లిష్ట స్థితిని నివారించే క్రమంలో బ్యాకప్ మరియు విద్యుత్ సరఫరా వంటి అవసరమైన అన్ని ఏర్పాట్లు/ ప్రత్యామ్నాయాలను మరియు అట్టి స్థితికి అనుగుణంగా వారికి వీలు కలిగేలా మరియు వేలంలో వారు విజయవంతంగా పాల్గొనేందుకు, సాధ్యపడేందుకు అవసరమైనటువంటి అన్ని బిడ్డర్లు ఏర్పాట్లు చేసుకోవాలి.

ప్రదేశం : ధర్మవరం
తేది : 07-02-2025

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్కెట్ రోడ్డు శాఖ, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా

విద్యుదాఘాతంతో బాల కార్మికుడి మృతి


మృతుడు రామ్‌చరణ్

ధర్మవరం రూరల్: విద్యుత్ షాక్‌కు గురై పని ప్రాంతంలో ఓ బాల కార్మికుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. ధర్మవరం మండలం మల్లేనిపల్లిలో ప్రతాపరెడ్డి ఇంటికి పెయింటింగ్ పనులు చేపట్టాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం కొందరు పెయింటర్లు పనిలో నిమగ్నమయ్యారు. వారితో పాటు పెయింటింగ్ పనికి వచ్చిన బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామానికి చెందిన మారుతి, సరస్వతి దంపతుల కుమారుడు రామ్‌చరణ్ (17) ఇంటి బయట ఇనుప నిచ్చెన వేసుకుని పెయింటింగ్ పని ముగించి మరో చోటుకు మార్చే క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ తీగలకు నిచ్చెన తగిలింది. దీంతో షాక్‌కు గురై అపస్మారక స్థితికి చేరుకున్న బాలుడిని తోటి పెయింటర్లు వెంటనే ధర్మవరంలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే రామ్‌చరణ్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై ధర్మవరం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

వసంతకు జాతీయ స్థాయి నంది అవార్డు


హైదరాబాదులో అవార్డు అందుకుంటున్న వసంత

పుట్టపర్తి టౌన్: గోరంట్లలోని బాలికల గురుకుల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న కత్తి వసంతకు జాతీయ స్థాయి నంది అవార్డు దక్కింది. ఆదివారం తెలుగు కళారత్నాల సాంస్కృతిక సేవా సంస్థల ఆధ్వర్యంలో హైదరాబాదు వేదికగా త్యాగరాయ గానసభలో జరిగిన జాతీయ స్థాయి నంది పురస్కారాల ప్రదానోత్సవంలో ఆమె అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ తెలుగు కళారత్నాల సీఈఓ డాక్టర్ రత్నం, కన్వీనర్ ధనాసి ఉషారాణి, హైకోర్టు న్యాయవాది జగదీశ్వర్, పాడుతాతీయగా ఫేమ్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతి

ఉరవకొండ: స్థానిక డ్రైవర్స్ కాలనీలో నివాసముంటున్న ఉపాధ్యాయుడు సత్యవరప్రసాద్ (48) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విడపనకల్లు మండలం పాల్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆయన ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ అనంతపురంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

డీఎస్పీ గారూ కాపాడండి!

- నల్లమాడ సీఐ దౌర్జన్యంపై ఎస్పీకి బాధితుడి ఫిర్యాదు
- తనపైనే ఫిర్యాదు చేస్తావా అంటూ రెచ్చిపోయిన సీఐ


అర్జీదారుతో మాట్లాడుతున్న ఎస్పీ రత్న

పుట్టపర్తి టౌన్: తనకు జరిగిన అన్యాయంపై ఎస్పీతో మొర పెట్టుకునేందుకు వచ్చిన ఓ బాధితుడి పట్ల ఓ సీఐ కర్కశంగా వ్యవహరించారు. తనపైనే ఫిర్యాదు చేస్తావా అంటూ బలవంతంగా జీపులో లాక్కొని అందరూ చూస్తుండగానే శరవేగంగా వెళ్లిపోయాడు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాలు.. నల్లమాడ మండలం మీసాలపల్లికి చెందిన దామోదర్... అదే మండల కేంద్రానికి చెందిన ఓ యువతికి రూ.40 వేలు డబ్బు అప్పుగా ఇచ్చాడు. అయితే డబ్బు చెల్లింపులో ఆమె నిర్లక్ష్యం కనబరుస్తుండడంతో గతంలో నల్లమాడ పీఎస్‌కు వెళ్లి సీఐ నరేంద్రరెడ్డికి దామోదర్ ఫిర్యాదు చేశాడు. అయితే అప్పటికే దామోదర్ అంటే గిట్టని సీఐ.. సదరు యువతి రాసిచ్చిన ప్రాంసరీ నోటును చించేసి, మెడికల్ సీటు ఇప్పిస్తానంటూ నమ్మించి యువతితో రూ.40 వేలు తీసుకుని మోసం చేశాడంటూ కేసు బనాయించారు. దీంతో మనస్తాపం చెందిన బాధితుడు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల ఫిర్యాదు వేదికలో డీఎస్పీ విజయ్‌కుమార్‌ను కలసి అర్జీ అందజేసి, తన గోడు వెళ్లబోసుకున్నాడు. అనంతరం కార్యాలయం బయట విలేకరుల సమావేశంలో మాట్లాడుతుండగా ఒక్కసారిగా సీఐ నరేంద్రరెడ్డి అక్కడకు చేరుకుని తనపైనే ఫిర్యాదు చేస్తావా? అంటూ మండిపడుతూ దామోదర్‌ని బలవంతంగా ఈడ్చుకెళ్లి జీపులో ఎక్కించి తీసుకెళ్లారు. ఆ సమయంలో దామోదర్ భయంతో తనను కాపాడాలంటూ గట్టిగా కేకలు పెట్టినా ఫలితం లేకపోయింది. సమస్య చెప్పుకునేందుకు వచ్చిన అర్జీదారుడిని బలవంతంగా జీపులో ఎక్కించుకుని వెళ్లడంతో అక్కడున్న పలువురు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు.

‘వేదిక’కు 58 వినతులు


జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలపై 58 వినతులు అందాయి. ఎస్పీ రత్న స్వయంగా పలువురి నుంచి అర్జీలు స్వీకరించి, బాధితులతో మాట్లాడారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్


నిందితులను అరెస్ట్ చూపుతున్న పోలీసులు

రామగిరి: మండలంలోని నసనకోట ముత్యాలమ్మ ఆలయంలో చోరీ చేసిన కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. రామగిరి పీఎస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను డీఎస్పీ హేమంత్‌కుమార్ వెల్లడించారు. ఈ నెల 3న నసనకోట సమీపంలోని ముత్యాలమ్మ ఆలయంలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు ఆచూకీని గుర్తించి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం కర్ణాటక సరిహద్దున ఎంసీ పల్లి వద్ద తచ్చాడుతున్న నిందితులను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేయడంతో చోరీ చేసినవైనాన్ని వారు వివరించారు. పట్టుబడిన వారిలో కర్ణాటకలోని పావగడకు చెందిన గంగాధర్, తిమ్మరాజు, రొద్దం మండలం తురకలాపట్నం గ్రామానికి చెందిన చాకలి పవన్‌కుమార్ ఉన్నారు. వీరి నుంచి రూ.1,70,219 హుండీలోని నగదుతో పాటు బంగారు, వెండి, ఇత్తడి ఆభరణాలు, ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. నిందితుల అరెస్ట్‌లో చొరవ చూపిన సీఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్‌యాదవ్‌ను డీఎస్పీ అభినందించారు.

పీఎస్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం


చికిత్స పొందుతున్న నరేష్

హిందూపురం అర్బన్: స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓ వ్యక్తి కత్తితో పొడుచుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే పోలీసులు అడ్డుకుని ఆస్పత్రికి తరలించారు. డీఎస్పీ మహేష్ తెలిపిన మేరకు... హిందూపురంలోని శ్రీకంఠపురానికి చెందిన బెల్లం నరేష్ కొంత కాలంగా కర్ణాటకలోని గౌరీబిదనూరుకు చెందిన ఓ యువతితో ప్రేమాయణం నడిపాడు. ఇది కాస్త బెడిసి కొట్టడంతో కొంత కాలంగా వారి మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి కొందరు దుండగులు తన భవనాన్ని కూలదోసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ డయల్ 100కు నరేష్ ఫోన్ చేశాడు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఆ సమయంలో గౌరీబిదనూరుకు చెందిన యువతి తండ్రి అక్కడ ఉండటంతో ఆయనను అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. విచారణలో నరేష్ పేరు చెప్పి కొందరు తనను గౌరీబిదనూరు నుంచి బలవంతంగా కారులో ఎక్కించుకుని వచ్చారని వివరించాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సోమవారం రాత్రి నరేష్‌ను విచారణ నిమిత్తం స్టేషన్‌కు పిలిపించారు. ఆ సమయంలో అసహనానికి గురైన నరేష్ అక్కడే ఉన్న కత్తి తీసుకుని పొడుచుకున్నాడు. సకాలంలో పోలీసులు అడ్డుకుని నరేష్‌ను ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి నరేష్‌పై ఆత్మహత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647. [V-6665]

WANTED

■ Dhanavantari అగ్రికల్చర్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం గల ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సెల్: 9849392532, 9701435968. [A-662]

■ మీ మండలం లో కాలేజ్ గేట్ వద్ద నిలబడి pamlets పంచాలి. డైలీ అమౌంట్ ఇవ్వబడును. Contact : G. MURALI, 9030661651, అనంతపురం. [A-1509]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K. Ph: 9160900024, 9640400073. [HA-1400]

■ హోండా కార్ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, HR, Receptionist, SQM, Tele Callers, కావలెను. Phone number: 9866065777. [A-762490]

■ అనంతపురం పట్టణంలోని ప్రముఖ ఇంటర్నేషనల్ జూనియర్ కాలేజ్ కొరకు లేడీ టెలికాలర్స్ & మీ మండలంలోనే ఉండి పని చేయుటకు అనంతపురం, సత్యసాయి జిల్లాల నుండి మార్కెటింగ్ మేనేజర్లు ప్రతి మండలానికి కావలెను. జీతం: 15000/- & డిగ్రీ చదివిన మేల్ స్టాఫ్ కావలెను, హాస్టల్‌లో ఖచ్చితంగా ఉండాలి. గమనిక: మహిళా సంఘాల లీడర్లు లేదా మహిళా సంఘాలలో, ఎస్.జి.ఓ.లలో, వాలంటీర్లుగా, డ్రిప్‌లో పనిచేసే లేదా పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత. సెల్: 9333966663. [A-661]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్, ఆటోమొబైల్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

4 లైన్లు రూ. 270/-
అదనపు లైను రూ. 60/-
ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం

ANANTHAPURAMU : 9010567770, 9492288307
DHARMAVARAM & PUTTAPARTHI : 9912220726
HINDUPUR & MADAKASIRA : 9912220723, 9705346587
GUNTAKAL & TADIPATRI : 9912220722
KADIRI : 9010593486
RAYADURG : 9010470185